సాక్షి తూర్పుగోదావరి

మంగళవారం । 7 । మార్చి । 2023



విఘ్నేశ్వరునికి వెండి బిందె


అయినవిల్లి: విఘ్నేశ్వరస్వామికి ఉదయగిరి శ్రీదేవి, ప్రసన్నకుమార్ దంపతులు (హైదరాబాద్) సోమవారం రూ.70 వేల విలువైన కిలో బరువైన వెండి బిందె సమర్పించారు.



వైఎస్సార్ సీపీ జోనల్ ఇన్‌చార్జిల నియామకం

వైఎస్సార్ సీపీ జోనల్ ఇన్‌చార్జీలను, అనుబంధ విభాగాలకు జిల్లా అధ్యక్షులను నియమించారు. - వివరాలు 8లో▸

డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు సోమవారం 7,550 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,370, మధ్య డెల్టాకు 1,410, పశ్చిమ డెల్టాకు 3,770 క్యూసెక్కులు వదిలారు.

న్యూస్‌రీల్

సత్యదేవునికి జన్మనక్షత్ర పూజలు



సత్యదేవునికి ఆయుష్యహోమం నిర్వహిస్తున్న పండితులు

అన్నవరం: రత్నగిరివాసుడు సత్యదేవుని జన్మనక్షత్రం 'మఖ' సందర్భంగా సోమవారం సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి, శంకరుల మూల విరాట్‌లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పండితులు తెల్లవారుజామున ఒంటి గంటకు సత్యదేవుని ఆలయం తెరిచి ప్రత్యేక పూజలు, స్వామి, అమ్మవార్లకు మహాన్యాశపూర్వక అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు విశేష అలంకరణ చేసి ఉదయం ఆరు గంటల నుంచి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు. దేవస్థానం ఇన్‌చార్జి ఈఓ చంద్రశేఖర్ అజాద్ పాల్గొన్నారు.

సత్యదేవుని దర్శించిన 20 వేల మంది భక్తులు

రత్నగిరిపై సత్యదేవుని సోమవారం 20 వేల మంది భక్తులు దర్శించారు. స్వామివారి వ్రతాలు 1,200 జరిగాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.20 లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. స్వామివారి జన్మనక్షత్రం 'మఖ'ను పురస్కరించుకుని రత్నగిరిపై యాగశాలలో సోమవారం ఆయుష్యహోమం నిర్వహించారు. ఆలయ పండితులు ఉదయం తొమ్మిది గంటలకు హోమం ప్రారంభించి 11 గంటలకు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు నీరాజనమంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ఏఈఓ, ఇన్‌చార్జి పీఆర్వో కృష్ణారావు పాల్గొన్నారు. ఆయుష్యహోమం టిక్కెట్ ధర రూ.2 వేల నుంచి రూ.1200కు తగ్గించాలని ఇన్‌చార్జి ఈఓ చంద్రశేఖర్ అజాద్ ఆదేశించారు. ఈ నిర్ణయం త్వరలో అమలులోకి రానుంది.

సుమారు 20 ఎకరాల్లో పంట నష్టం



రంపయర్రంపాలెం శివారులో దగ్ధమైన జీడిమామిడి తోట

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం గ్రామ శివారున బొప్పరి వారి మెట్ట ప్రాంతంలో జీడిమామిడి తోటల్లో అగ్నిప్రమాదం సంభవించింది. సోమవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా తోటలో మంటలు చెలరేగాయి. ఈ మంటలు పక్క తోటలకు కూడా వ్యాపించడంతో మొక్కలు కాలిపోయాయి. ఆరుగురు రైతులకు చెందిన సుమారు 20 ఎకరాల్లో పంట దెబ్బతింది. జీడిమామిడి తోటలపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నామని, అగ్నిప్రమాదంతో తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు వాపోయారు. ప్రభుత్వపరంగా తమను ఆదుకోవాలని రైతులు కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2023 -24 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్టు ప్రిన్సిపాల్ ఏ.వాణికుమారి తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఐదో తరగతిలో చేరే బాలికలకు ఏప్రిల్ 23 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకూ, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరే బాలికలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన బాలికలు పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 24 లోగా అందజేయాలన్నారు. మరింత వివరాలకు http:r//apfpcet.apcfrr.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. అలాగే 97017 33321 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పోక్సో కేసులో మూడేళ్ల జైలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): బాలికను వేధిస్తున్న ముద్దాయికి మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ జిల్లా పోక్సో స్పెషల్ కోర్టు జడ్జి వెంకటేశ్వరరావు సోమవారం తీర్పు ఇచ్చారు. బాధిత బాలికను మారుటి తండ్రి ఖలీఫా బర్కత్ ఆలీ ఇంట్లో నిర్బంధించి శారీరకంగా వేధిస్తున్నాడంటూ వచ్చిన సమాచారంపై చైల్డ్ వెల్ఫేర్ ప్రతినిధులు టూటౌన్ పోలీసులకు 2019 ఫిబ్రవరి 21న ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పటి ఎస్సై అమీనాబేగం కేసు నమోదు చేశారు. బాలిక నుంచి వివరాలు సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో నేరం నిరూపణ కావడంతో ముద్దాయి బర్కత్ ఆలీకి విచారణ పైవిధంగా శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. జిల్లా పోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

ఆదాయ బాటలో..

- నష్టాలను అధిగమించి లాభాల బాట
- కార్గో సేవల ద్వారా విశేష ఆదాయార్జన
- ప్రత్యేక సర్వీసులతో ప్యాకేజీ టూరు
- అదనపు ఆదాయ వనరులపై ఆర్టీసీ ఫోకస్





రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపోలో కార్గో సేవల ఆఫీసు

కొవ్వూరు: నష్టాలను అధిగమించి అదనపు ఆదాయ ఆర్జనపై ఆర్టీసీ దృష్టి సారించింది. కార్గో సేవలను విస్తృతం చేయడం, ప్రయాణికులను ఆకర్షించేలా పర్యాటక ప్రాంతాలకు ప్యాకేజీలు ప్రవేశపెట్టడం, పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు నడపడం లాంటి చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఆదాయం సమకూరే ఏమార్గాన్నీ వీడకుండా సంస్థ అధికారులు గట్టిగా కృషి చేస్తున్నారు. రెండేళ్లపాటు కరోనా విపత్తులో 50 నుంచి 60 శాతం మేర సంస్థ ఆదాయం కోల్పోయింది. కరోనా సద్దుమణిగాక కొన్నాళ్లుగా పూర్వపు పరిస్థితిని సంతరించుకోగలిగింది. జిల్లాలో రాజమహేంద్రవరంతో పాటు కొవ్వూరు, నిడదవోలు, గోకవరంలో సంస్థకు డిపోలున్నాయి. వీటి పరిధిలో 56 రూట్లలో 301 బస్సులు నడుస్తున్నాయి.

కార్గో సేవలతో ఊపు

ఆర్టీసీకి కార్గో సేవలు బాగా కలిసొస్తున్నాయి. ఈ సేవల ద్వారా సంస్థకు విశేష ఆదాయం సమకూరుతోంది. గతేడాది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్గో సేవల ఆదాయం విషయంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది కూడా ఆరంభం నుంచే జోరు కొనసాగిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి నాటికి జిల్లా వ్యాప్తంగా రూ.8.90 కోట్ల మేరకు ఆదాయం ఆర్జించింది. ఈనెలాఖరుకు రూ.9.50 కోట్ల మేర సగటు ఆదాయం లభించనుందని అధికారులు లెక్కగట్టారు. 2016 జూన్ నుంచి కార్గో సేవలు ప్రారంభమమైనా ఆరంభంలో అంతగా ప్రభావం చూపించలేకపోయాయి. సరైన ప్రోత్సాహం, ప్రణాళిక లేకపోవడం ఇందుకు కారణం. టీడీపీ హయాంలో 2018-19లో కేవలం రూ.3.30 కోట్లు ఆదాయం మాత్రమే లభించింది. ఇప్పుడు దానికి రెండు రెట్లు మించి ఆదాయం పెరిగింది.

ఇతర ఆదాయ వనరుల ద్వారా ..

అవకాశమున్న ఏ ఆదాయ వనరునూ ఆర్టీసీ విడిచిపెట్టడం లేదు. డిపోల్లోని సైకిల్ స్టాండ్లు, దుకాణాల అద్దెలతో పాటు ప్రత్యేక సర్వీసుల నిర్వహణ ద్వారా ఆదాయం పెంచుకుంటోంది. 2018-19లో నాలుగు డిపోలకు ఇతర మార్గాల ద్వారా రూ.34.90 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ ఏడాది జనవరి నెలాఖరు నాటికి రూ.38.83 కోట్లు ఆదాయం సమకూరింది. ఫిబ్రవరి, మార్చి నెలల ఆదాయం కూడా అంచనా వేసుకుంటే సుమారు రూ.42 కోట్ల మేర ఆదాయం వస్తుందని ఆర్టీసీ వర్గాలు భావిస్తున్నాయి. 2018-19లో నిడదవోలు డిపోకు ఇతర ఆదాయ వనరుల ద్వారా రూ.2.40 కోట్లు వస్తే ఇప్పుడు ఆ ఆదాయం రూ.3.51 కోట్లకు చేరుకుంది. అలాగే రాజమహేంద్రవరంలో రూ.20.22 కోట్ల నుంచి రూ.25.55 కోట్లకు, కొవ్వూరు డిపోలో రూ.3.86 కోట్ల నుంచి రూ.5.37 కోట్లకు రాబడి సాధించింది.

ప్రయాణికును ఆకట్టుకునేలా

- ప్రయాణికులను ఆకట్టుకునేందుకు ఆర్టీసీ లక్కీ కూపన్ల విధానం ప్రవేశపెట్టింది. నెలనెలా డ్రా తీస్తోంది. విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేస్తోంది.
- కొవ్వూరు డిపో నుంచి క్రైస్తవ పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సును నడుపుతున్నారు. పరిశుద్ధ పంచ క్షేత్రదర్శిని పేరుతో చైన్నైలోని డీజీఎస్ దినకర్ ప్రార్థన గోపురం, కోయంబతూర్లు పాల్ బేతస్తు మందిరం, నాగపట్నం వేళంగిని మాతాలయం, గుణదల మేరీమాత, గౌరీపట్నం నిర్మలగిరిమాత ఆలయాలను కలుపుతూ టూర్ ప్లాన్ చేసిన టూర్ విజయవంతమైంది.
- పంచభూత లింగదర్శిని పేరుతో కంచి, చిదంబరం, జంబుకేశ్వరం, అరుణాచలం, శ్రీకాళహస్తి ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది.
- త్రివైకుంఠ దర్శిని పేరుతో భద్రాచలం, ద్వారకా తిరుమల, అన్నవరం క్షేత్రాలకు ప్యాకేజీ తరహాలో బస్సులు నడుపుతోంది.
- ఉమ్మడి తూర్పు గోదావరిలో నవజనార్దన పారిజాతాలుగా గుర్తింపు పొందిన తొమ్మిది క్షేత్రాలను కలుపుతూ ప్రత్యేక యాత్ర బస్సు నడుతుతోంది.
- కార్తికమాసంలో పంచారామ క్షేత్రాలు, శబరిమలై, విజయవాడలకూ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపుతూ ఆదాయం పెంచుకుంటోంది.
- టూరిజం స్పాట్లను కలుపుతూ మన్యదర్శిని పేరిట ప్రయాణికులను ఆకట్టుకుంటోంది.
- సుమారు 50 మంది ముందుకు వస్తే ఎక్కడ నుంచి ఎక్కడికైనా బస్సు నడిపేందుకు తాము సిద్ధమని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.
- 2018-19లో ప్రత్యేక బస్సు సర్వీసుల ద్వారా రూ.156.23 కోట్లు వస్తే ఈ ఏడాది రూ.197 కోట్ల వరకు ఆదాయం రానుందని అంచనా.

ప్రయాణాలు పెరిగేలా ప్రోత్సాహం



కార్గో సేవలను మరింత విస్తృతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రతి సందర్భానికీ స్పందిస్తూ బస్సులను నడుపుతున్నాం. రోజువారీగా గిఫ్ట్ కూపన్లతోనూ ప్రయాణికులను ఆకర్షిస్తున్నాం. తద్వారా ఆర్టీసీలో ప్రయాణాలు పెరిగేలా చూస్తున్నాం. ప్రభుత్వంలో విలీనమయ్యాక సిబ్బంది, ఉద్యోగులు అంకితభావంలో పనిచేస్తున్నారు.

- కె.షర్మిల అశోక, డిస్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు అధికారి, రాజమహేంద్రవరం

గడిచిన ఐదేళ్లలో నాలుగు డిపోల ద్వారా ఆదాయం (రూ.లక్షల్లో)

సంవత్సరం	బస్ టికెట్లు	కార్గో	ఇతర మార్గాలు
2018-19	11801.82	330.83	3,490.51
2019-20	11,389.12	416.68	3,228.43
2020-21	5898.71	449.2	1,812.72
2021-22	8546.23	676.11	3,189.84
2022-23 (జనవరి వరకు)	11,801.09	797.19	3,883.35

మెట్టలో టీడీపీకి ఎదురుదెబ్బ

- మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిపై మాజీ జెడ్పీటీసీ నళినీకాంత్ ఫైర్
- వచ్చే ఎన్నికల్లో సహకరించేది లేదంటూ ఆగ్రహం



వడిశలేరులో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న నళినీకాంత్

రంగంపేట: మెట్ట ప్రాంతమైన రంగంపేట మండలంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ పెండ్యాల నళినీకాంత్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపై తిరుగుబావుటా ఎగరేశారు. వడిశలేరులో ఆదివారం రాత్రి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నళినీకాంత్ పుట్టినరోజు వేడుక జరిగింది. ఈ సందర్భంగా నళినీకాంత్ మాట్లాడుతూ తన కుటుంబం 40 ఏళ్లుగా టీడీపీకి సేవ చేస్తుందని, ఎప్పుడు ఏమీ ఆశించకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశామన్నారు. అలాంటిది ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కారణంగా తన మనసు తీవ్రంగా గాయపడిందన్నారు. ఇలాంటి వ్యక్తికి వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తే తాను, తన వర్గం ఎట్టి పరిస్థితుల్లో సహకరించమని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో బహిరంగంగా కుండబద్దలు కొట్టారు. దీంతో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టైందన్న చర్చ టీడీపీ శ్రేణుల్లో సాగుతుంది.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి చర్యలు

ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి



విలేకర్లతో మాట్లాడుతున్న మిథున్‌రెడ్డి తదితరులు

తాళ్లరేవు: వైఎస్సార్ సీపీని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని పార్టీ ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ పి.మిథున్‌రెడ్డి అన్నారు. మండలంలోని యానాం రిసార్ట్స్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులతో సోమవారం ఆయన సమావేశమై, పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ పిల్లి సుభాష్‌చంద్రబోస్ ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చించామని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు, గడప గడపకూ మన ప్రభుత్వం తదితర పార్టీ కార్యక్రమాలను మరింత మెరుగ్గా చేపట్టాలని అన్నారు. పార్టీని బలోపేతం చేసే అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశామన్నారు. అమలాపురం అల్లర్ల కేసుల్లో అమాయకులతో పాటు పలువురు విద్యార్థుల భవిష్యత్ పాడవ్వకుండా చూడాల్సిందిగా వివిధ కుల సంఘాల నాయకులు మంత్రి పినిపే విశ్వరూప్, పార్టీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి కేసులు ఉపసంహరించాల్సిందిగా కోరారన్నారు. త్వరలోనే మరోమారు కుల సంఘాల పెద్దలు ముఖ్యమంత్రిని కలుస్తారన్నారు. కేసులకు ముగింపు పలకనున్నట్లు తెలిపారు. పెద్దాపురం, రామచంద్రపురం నియోజకవర్గాల్లో పోటీకి సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న పోస్టుల్లో వాస్తవం లేదన్నారు. పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మాట్లాడుతూ, అమలాపురం ఘటనలకు సంబంధించి కుల సంఘాల పెద్దలను సీఎం వద్దకు తీసుకువెళ్లేలా చూస్తామన్నారు. ఆయనతో చర్చించి, కేసులు ఎత్తివేసే విధంగా సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రిజిస్టర్డ్ కేంద్రాల్లోనే సంతాన వైద్యసేవలు

- కలెక్టర్ మాధవీలత
- ఏఆర్‌టీ సరోగసి తొలి జిల్లాస్థాయి సమావేశం



స్పందనకు వచ్చిన అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): జిల్లాలో రిజిస్టర్డ్ సంతాన సాఫల్య కేంద్రాల్లో మాత్రమే సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ మాధవీలత అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లాస్థాయి తొలి ఏఆర్‌టీ సరోగసి కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు ఏఆర్‌టీ యాక్ట్ నిబంధనలను చర్చించారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ అనుమతి లేని ఆసుపత్రుల్లో సంతాన సాఫల్యం కోసం వైద్యం చేయించుకోవద్దన్నారు. ఏఆర్‌టీ క్లినిక్ లెవెల్ 1లో ఐవీఎఫ్ సేవలు మాత్రమే జరుగుతాయన్నారు. ఏఆర్‌టీ క్లినిక్ లెవెల్ 2లో ఐవీఎఫ్, సంతాన సాఫల్యత కోసం పూర్తి పరీక్షలు జరిపి తగిన సేవలు అందిస్తారన్నారు. సరోగసీ క్లినిక్‌లో వ్యక్తుల అద్దెగర్భం ద్వారా సంతాన సాఫల్యత సాధించేలా సేవలు ఉంటాయన్నారు. కమిటీలో చైర్మన్‌గా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి, సభ్యులుగా అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి మెంబర్, ఎన్జీవో మరియు మెడికల్ ప్రాక్టీషనర్ ఉంటారన్నారు. డీఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ, ప్రగతి ఐవీఎఫ్ లేప్రోస్కోపిక్ సెంటర్, హర్ష ఐవీఎఫ్ ల్యాబ్‌లో ఏఆర్‌టీ క్లినిక్ లెవెల్ 2 సేవలు అందిస్తారన్నారు. ప్రగతి ఐవీఎఫ్ లాప్రోస్కోపిక్ సెంటర్, హర్ష ఐవీఎఫ్ ల్యాబ్‌లో ఏఆర్‌టీ బ్యాంక్ సేవలను అందిస్తారన్నారు. లండన్ ఐవీఎఫ్ సెంటర్‌లో ఏఆర్‌టి క్లినిక్ లెవెల్ 1 సేవలు, ప్రగతి ఐవీఎఫ్ లాప్రోస్కోపిక్ సెంటర్‌లో సరోగసి సేవలు లభిస్తాయన్నారు.

అర్జీలకు నిర్ణీత సమయంలో పరిష్కారం

ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందనకు, 1902 కాల్ సెంటర్‌కు వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ మాధవీలత అధికారులకు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి 157 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలలో ఆర్థిక, ఆర్థికేతర అంశాల వారీగా విశ్లేషణ చేసుకుని పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. 1902 ద్వారా ప్రజల అర్జీలు నమోదు, పరిష్కారం అనంతరం ఆన్‌లైన్ అప్‌డేట్‌పై రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, పభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షిస్తున్నారన్నారు. శాఖల వారీగా అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాల ప్రగతి నివేదికలను జిల్లా అధికారులు సమీక్షకు ముందుగానే అందించేందుకు సమాయత్తం కావాలన్నారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బందికి సంబంధించి ముఖచిత్ర హాజరు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్పందనలో ఇప్పటి వరకు 429 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 22 ఫిర్యాదులు తిరిగి వచ్చాయన్నారు.

సరస్వతీ నిలయాలకు లక్ష్మీ కటాక్షం

- పాఠశాలలకు నిర్వహణ నిధుల విడుదల
- రెండో విడతగా రూ.2.22 కోట్ల మంజూరు
- ఖాతాలకు జమ చేసే పనిలో అధికారులు



పాఠశాల

రాయవరం: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న విషయం అందరికీ తెలిసిందే. మన బడి నాడు-నేడు పథకంలో భాగంగా రెండు విడతల్లో అదనపు తరగతి గదుల మంజూరుతో పాటు తాగునీరు, టాయిలెట్లు, విద్యుదీకరణ, ఫర్నిచర్ తదితర అన్ని రకాల సౌకర్యాలూ కల్పించారు. మరోపక్క పాఠశాలల నిర్వహణ ఖర్చులకు కూడా ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తోంది. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలలకు రెండో విడత మెయింటెనెన్స్ గ్రాంటును విడుదల చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

మొదటి విడతలో..

- ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని మొత్తం 4,320 పాఠశాలలకు రూ.13,64,55,000 గ్రాంటు మంజూరైంది.
- ఇందులో 20 శాతం అంటే రూ.2,72,91,000 తొలి విడతగా విడుదల చేశారు.
- మండల విద్యాశాఖ కార్యాలయాల నిర్వహణకు ఒక్కో ఎంఆర్‌సీకి రూ.70 వేల వంతున ఇచ్చారు. ఈవిధంగా కాకినాడ జిల్లాలో 21, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 22, తూర్పు గోదావరి జిల్లాలో 10 ఎంఆర్‌సీలకు కలిపి రూ.37.10 లక్షలు విడుదలయ్యాయి.
- కంటింజెంట్, మెయింటెనెన్స్, సమావేశాల నిర్వహణ, టీఎల్ఎం నిమిత్తం ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది.
- అదేవిధంగా ప్రతి జిల్లాలోని ఒక్కో స్కూల్ కాంప్లెక్స్‌కు రూ.20 వేల వంతున కోనసీమ జిల్లాలో 122, కాకినాడ జిల్లాలో 94, తూర్పు గోదావరి జిల్లాలో 43 స్కూల్ కాంప్లెక్స్‌లకు కలిపి రూ.51.80 లక్షలు విడుదలయ్యాయి.

గ్రాంట్ విడుదల చేస్తారిలా..

పాఠశాలల్లో పలు రకాల అవసరాల నిమిత్తం ప్రభుత్వం నిధులు ఇస్తుంది. సుద్దముక్కలు, స్టేషనరీ కొనుగోలు, పేరెంట్స్ కమిటీ సమావేశాలు, తాగునీరు, టాయిలెట్ల నిర్వహణ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం) వంటి వాటికి గ్రాంటు విడుదల చేస్తుంది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఒక్కో ప్రాథమిక పాఠశాలకు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకూ నిధులు ఇస్తారు. అలాగే ఉన్నత పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ.75 వేల వరకూ ఇస్తారు.

రెండో విడతగా రూ.2.22 కోట్ల విడుదల

- రెండో విడతగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని పాఠశాలలకు రూ.2,22,23,000 విడుదల చేశారు.
- 2,884 ప్రాథమిక, 258 ప్రాథమికోన్నత, 638 ఉన్నత, 22 సీనియర్ సెకండరీ కలిపి మొత్తం 3,802 పాఠశాలలకు ఈ నిధులు విడుదల చేశారు.
- వీటిని ఆయా పాఠశాలల ఖాతాలకు జమ చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం గ్రాంటు ఇస్తుందిలా..

విద్యార్థుల సంఖ్య	ఇచ్చే గ్రాంటు (రూ.లలో)
1 - 30	10,000
31 - 100	25,000
101 - 250	50,000
251 - 1,000	75,000

సద్వినియోగం చేసుకోవాలి



పాఠశాలల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం రెండో విడత మెయింటినెన్స్ గ్రాంటు విడుదల చేసింది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దీనిని ప్రధానోపాధ్యాయులు సక్రమంగా వినియోగించుకోవాలి. ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన బిల్లులను గడువులోగా సంబంధిత అధికారులకు సమర్పించాలి.

- జి.నాగమణి, రీజినల్ జాయింట్ డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ, కాకినాడ

చతుర్వేద యాగంలో విజయేంద్ర సరస్వతి



విజయేంద్ర సరస్వతి ఆశీర్వచనాలు తీసుకుంటున్న హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: స్థానిక ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో (సంస్కృత కళాశాలలో) జరుగుతున్న శ్రీనివాస బుక్ సహిత చతుర్వేదయాగంలో సోమవారం కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి పాల్గొన్నారు. వెంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ, హిందూ ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో ఈ యాగం నిర్వహిస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు వేదపారాయణ చేశారు. 33 మంది రుత్విక్కులు, 60 మంది మహా పండితులు మూడు రోజులుగా ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు కె.సరస్వతీ ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు ఆకెళ్ల విభీషణశర్మ, దత్తాత్రేయ ఘనపాఠి, గుళ్లపల్లి శివశర్మ అవధాని, మహా మహోపాధ్యాయ దోర్బల ప్రభాకర శర్మ ఆధ్వర్యంలో పూజాదికాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సోమవారం రాత్రి కంచి కామకోటి పీఠాధిపతిని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర పాల్గొన్నారు.

క్లుప్తంగా

జీవ వైవిధ్యాన్ని కాపాడుకుంటేనే
మానవ మనుగడ

- డాక్టర్ ఉమర్ ఆలీషా
- తునిలో మత సామరస్య సదస్సు



ఆధ్యాత్మిక సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ ఉమర్ ఆలీషా

తుని: జీవ వైవిధ్యాన్ని కాపాడుకుంటేనే మానవ మనుగడ సుఖశాంతులతో కొనసాగుతుందని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య, ఆధ్యాత్మిక పీఠాధిపతి సద్గురు డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. తుని కొహెన్‌షా వలీ ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యాన సోమవారం మత సామరస్య సదస్సు జరిగింది. వివిధ మత ప్రతినిధులుగా శతావధాని డాక్టర్ తాతా సందీప్‌శర్మ (హిందూ), సూఫీ షేక్ అహ్మద్ జానీ (ఇస్లాం), ఎంఎస్ విలియమ్స్ (క్రైస్తవ), భవర్‌లాల్ జైన్ (జైన), బి.రత్నం (బౌద్ధ), గురు చరణ్ సింగ్ సాధు (సిక్కు) మాట్లాడుతూ, ఆయా మతాల ధర్మాన్ని, విశిష్టతను వివరించారు. డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ, అడవులను నరకవద్దని, జంతువులను చంపవద్దని ఉద్బోధించారు. ఎంతటి ఉన్నత విద్యావంతుడైనా మానవత్వం చూపకపోతే అశాంతి, అభద్రత పెరుగుతాయని చెప్పారు. మానవత్వం పరిఢవిల్లాలంటే ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మం, అహింస, క్షమ, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాలను పెంపొందించుకుని, ఆచరించాలని అన్నారు. అన్ని మతాల ధర్మాల్లో ఆధ్యాత్మికత ఒక్కటేనని గ్రహించి భిన్నత్వం నుంచి ఏకత్వం వైపు నడిపించేది శ్రీ విశ్వ విజ్ఞాన విద్య, ఆధ్యాత్మిక పీఠం తత్వమని ప్రబోధించారు. మత ఛాందస తత్వం వలన దుష్టత్వం, రాక్షసత్వం పెరిగి మానవాళికి తీవ్ర నష్టం కలుగుతాయని అన్నారు. అందరిలో ఉన్న దైవం ఒక్కరే అన్న ఏకత్వ భావనకు రావాలని సూచించారు. వివిధ మతాలు, సంస్కృతులు, భిన్న భాషలు ఉన్న మన దేశం ఆధ్యాత్మిక రాజధానిగా విరాజిల్లుతోందని చెప్పారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
Website: www.dwarakatirumala.org e-mail: eo_dwarakatirumala@yahoo.co.in
E-Procurement Tender Notice
REV65-OPOMOEOFF/1/2023-D1 dt.06-03-2023
www.apeprocurement.gov.in
07-03-2023 నుండి 14-03-2023 వరకు
ఫోన్ నెం. : 91105 42000, 75690 00087, 90075 07804.

వైఎస్సార్ సీపీ జోనల్ ఇన్‌చార్జిల నియామకం



డాక్టర్ యనమదల మురళీకృష్ణ | జమ్మలమడక నాగమణి | పెద్ది రత్నాజీ | జక్కంపూడి గణేష్ | మిండగుదిటి శిరీష్ | నీలి వీర ఆనందకుమార్ | అల్లి రాజబాబు | అబ్దుల్ బషీరుద్దీన్ | కర్రి త్రినాథ్‌రెడ్డి | గొల్లపల్లి బుజ్జి



- జిల్లాల అనుబంధ విభాగాలకు అధ్యక్షులు
- పార్టీ బలోపేతానికి చర్యలు
- కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: వైఎస్సార్ సీపీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా.. పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న నాయకులను జోనల్, అనుబంధ విభాగాల్లో నియమించారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ విభాగాలకు జోనల్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వివరాలివీ..

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల జోనల్ ఇన్‌చార్జిలు

విభాగం	నియోజకవర్గం	జోనల్ ఇన్‌చార్జి
యువజన	రాజమహేంద్రవరం సిటీ	జక్కంపూడి గణేష్
వైద్య	రామచంద్రపురం	డాక్టర్ యనమదల మురళీకృష్ణ
రైతు	రామచంద్రపురం	కర్రి త్రినాథ్‌రెడ్డి
బీసీ సెల్	కాకినాడ సిటీ	అల్లి రాజబాబు
వైఎస్సార్ టీయూసీ	రాజోలు	భూపతి అజయ్‌కుమార్
పంచాయతీరాజ్	ప్రత్తిపాడు	గొల్లపల్లి బుజ్జి
ఎస్టీ సెల్	పోలవరం	సృజన దువ్వెళ్ల
మైనార్టీ సెల్	కాకినాడ సిటీ	అబ్దుల్ బషీరుద్దీన్
విద్యార్థి	రాజమహేంద్రవరం సిటీ	నీలి వీర ఆనందకుమార్
వికలాంగులు	చింతలపూడి	తాటిపర్తి రాజు
వైఎస్సార్ సేవాదళ్	భీమవరం	చిన్నిమిల్లి వెంకటరాయుడు
వాణిజ్య	కాకినాడ సిటీ	పెద్ది రత్నాజీ
సాంస్కృతికం	రాజమహేంద్రవరం రూరల్	ఆశ నాగులాపల్లి
ప్రచార	ముమ్మిడివరం	సీహెచ్ శ్రీనివాసరాజు
మహిళ	కాకినాడ రూరల్	జమ్మలమడక నాగమణి
గ్రీవెన్స్ సెల్	పి.గన్నవరం	పెని శ్రీనివాస్
చేనేత	అనపర్తి	పెనుగొండ శ్రీనివాసరావు

కాగా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పలు అనుబంధ విభాగాలకు జిల్లా అధ్యక్షులను కూడా నియమించారు.

కోనసీమ జిల్లా

విద్యార్థి	పి.గన్నవరం	మిండగుదిటి వెంకట సాయి శిరీష్ నారాయణస్వామి
సాంస్కృతికం	కొత్తపేట	సత్తిరాజు ఉషారాణి

కాకినాడ జిల్లా

మైనార్టీ సెల్	కాకినాడ సిటీ	ఎండీ బాషా
సాంస్కృతికం	జగ్గంపేట	పెద్దాడ రాజబాబు
వైఎస్సార్ సేవాదళ్	పెద్దాపురం	మేడిశెట్టి వెంకట రమణ
పంచాయతీరాజ్	పెద్దాపురం	మోరంపూడి రంగనాయకులు
క్రిస్టియన్ మైనార్టీ సెల్	కాకినాడ రూరల్	దడాల జాషువా
వికలాంగులు	పిఠాపురం	ఒమ్మి గురవయ్య

వ్యక్తి గల్లంతు: కేసు నమోదు



వెంకటరెడ్డి (ఫైల్)

సఖినేటిపల్లి: మండలంలోని అప్పనరామునిలంకకు చెందిన తోట వెంకటరెడ్డి(50) ఈ నెల 4 రాత్రి నుంచి కనిపించ కుండా పోయాడు. ఈ ఘటనపై కుమారుడు విక్రాంత్ ఆదివారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వెంకటరెడ్డి ఎప్పటిలానే నాలుగో తేదీన సఖినేటిపల్లి వైపు నున్న గోదావరిపాయ (బాడిరేవు)పై ఉన్న పక్కావంతెన మీదుగా సైకిల్‌పై వెళ్లాడు. కానీ సాయంత్రం మాత్రం అతడు ఇంటికి రాలేదు. ఆ రోజు ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికులు కలసి బంధువులు ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేదు. దీంతో వెంకటరెడ్డి కుమారుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు బోల్తా

అంబాజీపేట: స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎదురుగా సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వడ్లూరుకు చెందిన వీవీ సీతారామరాజు తన కారులో అమలాపురం వెళుతున్నాడు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సమీపానికి వచ్చే సరికి ప్రమాదవశాత్తూ కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న ఇటుకల గుట్టను ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న సీతారామరాజు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఎటువంటి ప్రమాదం సంభవించకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

చాట్‌బాట్‌తో సత్ఫలితాలు



స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్‌ను ఫిర్యాదీకి అందజేస్తున్న ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి. చిత్రంలో ఏఎస్పీ లతామాధురి



రికవరీ చేసిన సెల్‌ఫోన్లు

- 85 సెల్ ఫోన్ల రికవరీ
- ఫిర్యాదీలకు అందజేత

అమలాపురం టౌన్: సెల్‌ఫోన్ల చోరీలపై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రారంభించిన చాట్‌బాట్ సేవలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. సెల్‌ఫోన్లు చోరీ లేదా పోగొట్టుకున్న వారి నుంచి చాట్‌బాట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 600 ఫిర్యాదులు అందాయి. వీటిలో 85 ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. వీటిని జిల్లా ఎస్పీ సీహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డి సోమవారం తన కార్యాలయంలో సంబంధిత బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెల్ ఫోన్లు చోరీ అయినా, పోగొట్టుకున్నా చాట్‌బాట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చోరీ అయిన 30 సెల్‌ఫోన్లకు సంబంధించిన నిందితులను అరెస్టు చేశామని చెప్పారు.

14 గంజాయి కేసుల్లో 69 మంది అరెస్టు

జిల్లాలో గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా నేరాలపై నమోదైన 14 కేసులలో 69 మందిని అరెస్టు చేశామని ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అలాగే గంజాయి కలిగి ఉండడం, తాగడం వంటి నేరాలపై 70 కేసులు నమోదు చేశామని చెప్పారు. ఇలాంటి కేసులలో పట్టుబడుతున్న యువకులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు. వారిలో పరివర్తనకు కృషి చేస్తున్నామని, వారి తల్లిదండ్రులను మందలిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి రహిత సమాజం కోసం పలు కాలేజీల్లో తమ సీఐలు, ఎస్సైలు జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని చెప్పారు. గడచిన ఆరు నెలలుగా జిల్లాలో వెయ్యి కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. విలేకర్ల సమావేశంలో జిల్లా ఏఎస్పీ కె.లతామాధురి, స్పెషల్ బ్రాంచి సీఐ కె.రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా రేషన్ బియ్యం స్వాధీనం

- ఆలమూరు, అంబాజీపేట మండలాల్లో విజిలెన్స్ దాడులు
- 7.9 టన్నుల బియ్యం పట్టివేత
- డ్రైవర్ అరెస్టు.. వ్యాపారులపై కేసులు



జొన్నాడలో వ్యాన్‌తో రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు



అంబాజీపేటలో పట్టుబడిన రేషన్ బియ్యాన్ని స్టాక్ పాయింటుకు తరలిస్తున్న ఎంఎస్‌ఓ రమాదేవి

ఆలమూరు/అంబాజీపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రెండు ప్రాంతాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం దాడులు చేశారు. 7.9 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఒకరిని అరెస్టు చేయగా, వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. విజిలెన్స్ ఎస్పీ పీవీ రవికుమార్ ఆదేశాల మేరకు ఈ దాడులు చేశారు. వివరాలివీ.. మండపేట మండల సరఫరా అధికారి (ఎంఎస్‌ఓ) సుబ్బరాజు కథనం ప్రకారం.. ఆలమూరు మండలం నర్సిపూడికి చెందిన బియ్యం వ్యాపారి పసలపూడి గంగరాజు ఆదేశాల మేరకు డ్రైవర్ నాగేంద్ర రాజోలు మండలం మునికిపల్లికి వెళ్లాడు. అక్కడ కొబ్బరి తోటలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యం లోడు చేసుకుని తిరుగు పయనమయ్యాడు. జొన్నాడ వచ్చిన తరువాత ఫోన్ చేస్తే బియ్యం ఎక్కడ దిగుమతి చేయాలో చెబుతానని నాగేంద్రకు వ్యాపారి గంగరాజు ముందుగానే చెప్పాడు. ఆ మేరకు నాగేంద్ర జొన్నాడ బస్టాండ్ జంక్షన్‌కు వచ్చిన తరువాత గంగరాజుకు ఫోన్ చేస్తున్నాడు. దీనిపై అప్పటికే ముందస్తు సమాచారం అందడంతో సీఐ టి.శ్రీనివాస్, తహసీల్దార్ ఐపీ శెట్టి ఆధ్వర్యాన అధికారుల బృందం ఆ వ్యాన్‌పై ఆకస్మికంగా దాడి చేశారు. మొత్తం 121 బస్తాల్లో అక్రమంగా తరలిస్తున్న 5.3 టన్నుల రేషన్ బియ్యాన్ని, వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బియ్యం విలువ రూ.8.12 లక్షలుగా నిర్ధారించారు. వ్యాన్‌ను సీజ్ చేసి, డ్రైవర్ నాగేంద్రను అరెస్టు చేశారు. నర్సిపూడికి చెందిన బియ్యం వ్యాపారి పసలపూడి గంగరాజుపై ఆలమూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మండపేట సివిల్ సప్లయ్ గోడౌన్‌కు తరలించారు. వ్యాన్‌ను స్థానిక పోలీసులకు అప్పగించారు. ఎస్సై ఎస్.శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబాజీపేటలో..

స్థానిక డైలీ మార్కెట్ రోడ్డులోని సుబ్రహ్మణ్యేశ్వర రైస్ మర్చంట్స్‌పై మండల సరఫరా అధికారి (ఎంఎస్‌ఓ) ఎం.రమాదేవి, వీఆర్‌ఓ జి.కోమలి సహకారంతో విజిలెన్స్ సీఐ రమేష్, ఏఓ భార్గవ మహేష్ దాడి చేశారు. 71 ప్లాస్టిక్ సంచుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 2,600 కేజీల రేషన్ బియ్యాన్ని, ఎలక్ట్రికల్ కాటాను స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని కోట్ల లక్ష్మీనారాయణమూర్తిపై 6ఎ కేసు నమోదు చేసి, షాపును సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని స్థానిక మండల స్థాయి స్టాక్ పాయింటుకు తరలించారు. అధికారుల వెంట ఏఎస్సై సూర్యనారాయణ, మహిళా పోలీస్ జె.కనకదుర్గ తదితరులు ఉన్నారు.

గొల్లప్రోలులోనూ అపశ్రుతి

- పాఠశాలలో ఖేలో ఇండియా దేహదారుఢ్య పరీక్షలు
- స్పృహ తప్పిన ఆరుగురు విద్యార్థినులు
- హుటాహుటిన పీహెచ్‌సీకి తరలింపు
- కోలుకున్న బాలికలు



చికిత్స పొందుతున్న విద్యార్థినులు



అస్వస్థతకు గురైన విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈఓ అన్నపూర్ణ

పిఠాపురం: ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట జెడ్పీ హైస్కూలులో ఈ నెల 3న మండుటెండలో రన్నింగ్ నిర్వహించడం.. సుమారు 25 మంది పదో తరగతి విద్యార్థినులు సొమ్మసిల్లి, ఆసుపత్రి పాలైన విషయం తెలిసిందే. దీనిని ఇంకా మరువక ముందే గొల్లప్రోలు ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇటువంటి అపశ్రుతే చోటు చేసుకుంది. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆరు అంశాల్లో పరీక్షలు నిర్వహించి, ఆన్‌లైన్ చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలోనే గొల్లప్రోలు బాలికల హైస్కూకులలో 30 మంది విద్యార్థినులను సోమవారం ఉదయం ఉపాధ్యాయులు గ్రౌండ్‌కు తీసుకువెళ్లి పరుగు పరీక్ష నిర్వహించారు. ఎండ తీవ్రతకు తాళలేక వీరిలో ఆరుగురు విద్యార్థినులు డీహైడ్రేషన్‌కు గురై స్పృహ తప్పి పడిపోయారు. అప్రమత్తమైన ఉపాధ్యాయులు వెంటనే వారిని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులకు డాక్టర్ శ్యామల వైద్య సేవలందించారు. వారికి ఎటువంటి అపాయమూ లేదని తెలిపారు. విషయం తెలియడంతో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కేఎస్‌ఎస్ అన్నపూర్ణ, డీవైఈఓ సుభద్రలు గొల్లప్రోలు బాలికల పాఠశాలను సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. బాలికలతో మాట్లాడి, వివరాలు తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాల్లో పరుగు పరీక్షలు నిర్వహించవద్దని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సంఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా కూడా ఫోనులో ఆరా తీశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థినులకు అందించిన వైద్య సేవలపై పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుబ్బారావుతో మాట్లాడారు. బాలికల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

క్రైం కార్నర్..

కాలువలో పడి చిన్నారి మృతి



లోక్యశ్రీ మృతదేహం

ఉండ్రాజవరం: ఇంటి ముందు ఆడుకుంటూ కనిపించకుండా పోయిన ఓ చిన్నారి ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతి చెందింది. తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వడ్లూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్సై కె.రామారావు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చిన్నారి కట్టా లోక్యశ్రీ (3) ఆదివారం ఉదయం ఇంటి ఆవరణలో ఆడుకుంటోంది. ఆ క్రమంలో సమీపంలోని కాలువ వద్దకు వెళ్లి, ప్రమాదవశాత్తూ అందులో పడి మృతి చెందింది. చిన్నారి కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు ఉమాకృష్ణవేణి, వెంకట శ్రీనివాస్ ఇంటి పరిసరాల్లో గాలించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులకు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. పాప ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తేతలి గ్రామ సమీపాన అత్తిలి కాలువలో చిన్నారి లోక్యశ్రీ సోమవారం ఉదయం విగతజీవిగా కనిపించింది. ఏకైక కుమార్తె మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. వారి కడుపుకోత ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. ప్రమాదవశాత్తూ మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామారావు తెలిపారు.

రూ.6 కోట్లకు మోసం చేశారని ఫిర్యాదు

కాకినాడ సిటీ: తమ వద్ద రొయ్యలు కొనుగోలు చేసి, రూ. 6 కోట్లు ఇవ్వకుండా హర్ష సీఫుడ్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కనకాల సత్తప్పనాయుడు, కనకాల నాగబాబు, మండ రాములు మోసం చేశారని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు సోమవారం పలువురు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాలెపు సత్యనారాయణ, ఓలేటి శ్రీనివాస్ విలేకర్లతో మాట్లాడారు. తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ పెదవలసల గ్రామానికి చెందిన 12 మంది కలిసి కాలభైరవ ఆక్వా కమిటీగా ఏర్పడి, చిల్లరగా రొయ్యలు కొనుగోలు చేసి, చిరువ్యాపారం చేస్తున్నామని తెలిపారు. తాళ్లరేవు మండలం గుడ్డివాని తూము వద్ద ఉన్న హర్ష సీఫుడ్స్ కంపెనీకి 2017 నుంచి 2019 వరకూ తాము రొయ్యలు సరఫరా చేశామన్నారు. వీటికి సంబంధించి తమకు ఆ కంపెనీ రూ.6 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఆ బకాయిని ఆ సంస్థ యజమానులు ఎగవేశారని ఆరోపించారు. దీనిపై అనేకసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందనా కనిపించలేదన్నారు. న్యాయంగా చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వకపోగా తమపై హత్యాయత్నం, అత్యాచార కేసులు బనాయించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నారని అన్నారు. దీనిపై తాము ఇచ్చిన ఫిర్యాదును జిల్లా ఎస్పీకి కలెక్టర్ కృతికా శుక్లా సిఫారసు చేశారని వారు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



మృతుడు పుల్లారావు (పాతచిత్రం)

సఖినేటిపల్లి: మండలంలోని అంతర్వేదికరలో సోమవారం విద్యుత్ షాక్‌కు గురై అదే గ్రామానికి చెందిన బెల్లంకొండ పుల్లారావు (36) మృతి చెందాడు. ఇంటి ఆవరణలోని రేకుల షెడ్డు వద్ద విద్యుత్ వైరు సరి చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా షాక్ తగలడంతో అతడు మృతి చెందాడు.

తాపీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న పుల్లారావు మృతితో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అతడికి భార్య లోకేశ్వరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి మృతదేహం లభ్యం



శివ మృతదేహం

ఆత్రేయపురం: గౌతమీ గోదావరి పొట్టిలంక పాయలో ఆత్రేయపురం మండలం వద్దిపర్రు ఒడ్డున గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం ఉదయం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. కడియం మండలం వీరవరానికి చెందిన యువకులు, ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన సమ్మింగి శివ (24) కలిసి క్రికెట్ ఆడుకునేందుకు వద్దిపర్రు వద్ద గోదావరి ఒడ్డుకు ఆదివారం సాయంత్రం వెళ్లారు. కాసేపు ఆడుకున్న అనంతరం శివ గోదావరిలో స్నానానికి దిగాడు. అక్కడ నీటి ఉధృతి, లోతు ఎక్కువగా ఉండటంతో గల్లంతయ్యాడు. అతడి మృతదేహం సోమవారం ఉదయం సంఘటన స్థలానికి సమీపంలోనే లభ్యమైందని ఎస్సై సీహెచ్ సుధాకర్ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ టెన్త్, ఇంటర్ వన్‌సిట్టింగ్ (రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిల్ అయినవారు కట్టుకొనే అవకాశం) డిగ్రీ, పీజీ, (సైన్స్ & ఆర్ట్స్) MBA, B.Li.Sc, M.Li.sc, ఎగ్జామ్స్ అన్నీ మా విద్యాసంస్థల్లో జరుగును. 100% పాస్, మా ఆఫీస్ & కాలేజి కాకినాడ దగ్గరలో గల గొల్లలపాలెం, కాకతీయ విద్యా సంస్థలు. 2023 - 2024 అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫోన్: 98495 82043, ఆత్రేయపురం ఫోన్: 83414 82043, రాజమండ్రి ఫోన్: 99494 82757 [V-1769]

Real Estate

HOUSE FOR SALE
■ RJY, కొంతమూరు, రాజరాజేశ్వరి గుడి ఆర్చ్ రోడ్‌లో 200 చ॥గ॥లలో 3BHK ఇండి విద్యువల్ హౌస్, సీలింగ్, కబోర్డ్స్, కార్‌పార్కింగ్‌తో అమ్మకము. బ్యాంక్‌లోన్ సౌకర్యం. యూట్యూబ్ 96182 17658 [R-4606]

TO-LET
■ PEDDAPURAM LEASE / RENT COMMERCIAL USE, G+2, G 1300Sft, 1St 1900Sft, 2nd 1900 Sft 7013877252, 9246646111 [HA-10031]

Services

■ We Release your pledged gold బంగారం బ్యాంక్సుల్లో ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5713]

GOLD FINANCE
■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) [B-967]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786689]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2328]

Wanted

■ విజయవాడలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు రికవరీ మేనేజర్స్ కావలెను. జీతం: 18000+ఫుడ్, ఎకామిడేషన్ కలదు. ✆ : 81870 83218 [R-5677]

■ ప్రముఖ హోటల్ & హాస్పిటల్‌లో 12 గం॥ డ్యూటీ చేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం+PF+ESI ప్రదేశం: రాజమండ్రి. ✆ 95732 93774, 63043 92656 [B-950]

■ రాజమండ్రిలో ప్రముఖ బ్యాంక్ రికవరీ ఏజెన్సీ నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టు వీలర్ మస్ట్. 9182571445, 6300184746. [C-789391]

■ హైదరాబాద్‌లోని ఆప్తా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోవడానికి 21-45 వయసు గల M/F Caretakers కావలెను. జీతం: 16-18 వేలు, భోజనం,వసతి,ఇన్సూరెన్సు కలవు.9381848549 [G-394]

■ హైదరాబాద్‌లోని ఓల్డేజ్ హోం కొరకు రెసి॥ లేడీ కేర్‌టేకర్స్, రెసి॥ వంటవారు (వ. 35-40) & ఆయాలు కావలెను. మంచి జీతం, ఫ్రీ వసతి+ భోజనం. ఫోన్: 9700006699, 7981467036 [H-793518]

■ కాకినాడ Fotondoors కంపెనీనందు పనిచేయుటకు అనుభవం కలిగిన Marketing Executives (M) కావలెను. టూ వీలర్ తప్పనిసరి. ✆ 88826 59999 [B-420]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము, హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీవార్డెన్స్, లేడీసూపర్‌వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు, వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931 / 9246585901 [HA-10360]

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP. Dr., Q: 5th - Degree, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ. Hyd ఫోన్: 7995884445 [HA-1062]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ కలవు. ఫ్రీ బుక్‌లెట్ కొరకు సంప్ర : 90595 09586 [L-542]

■ Wanted Vice Principal, Admissions Dept Incharge and Tele Callers. Salary: 9000/- to 18000/- Qualification: Any Degree. Age: 23 to 45, Job Location: Rajahmundry. Contact: 92487 33370 [G-4044]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

Walk In-Interview
A reputed organization in Kakinada Requires the Following key position
Senior Marketing Officers
Field Officers & Sales Executives
Candidates with any degree can apply and experienced persons will be only considered
Arractive Salary Packages & Incentives will be given
Interested candidates can walk along with original certificates, Xerox copies & Passport size Photos on 08-03-2023 (Wednesday) at 10:00 A.M.
Office Near Big C, Opposite Tilak Street, Main Road, Kakinada Ph.33310 40531

PYDAH GROUP OF INSTITUTIONS
We are looking for a Dynamic & Energetic
Academic Coordinators / Administrators
having good experience as Principal, AGM's or any Administrative role at schools or colleges and would like to take challenges.
Salary is negotiable for deserving candidates
interested candidates may send their resume to
sriram@pydah.edu.in, Call: 83310 40530